క్లుప్తంగా

రైతులకు అవగాహన



మిర్తివలసలో యాసిడ్‌ను తయారు చేస్తున్న సిబ్బంది

బలిజిపేట: ఎగ్ ఎమినో యాసిడ్ వినియోగం వలన చెట్లకు కావలిసిన పోషకాలు, ప్రోటీన్లు లభ్యమవుతాయని ఎంసీఆర్‌పీ లక్ష్మి అన్నారు. మిర్తివలసలో బయో ఇన్పుట్ సెంటర్ వద్ద ఎగ్ ఎమినో యాసిడ్ తయారీపై రైతులకు శుక్ర వారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ దీని వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్య క్రమంలో తిరుపతిరావు, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

డోలీ కష్టాలు వీడడం లేదు..

పార్వతీపురం రూరల్: కూటమి ప్రభుత్వంలో గిరిజనుల కష్టాలు, డోలీ మోతలు తప్పడం లేదని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్‌కుమార్ శుక్ర వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇంటింటికి రేషన్ విధానం రద్దు చేయడం వల్ల పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లో ఉన్న గిరిజనులు కిలోమీటర్ల మేర నడిచివెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు సైతం డోలీ కష్టాలు వీడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికై నా పాలకులు స్పందించి గిరిజన కష్టాలు తీర్చాలని ఆయన కోరారు.

మాదక ద్రవ్యాలతో భవిష్యత్ నాశనం



మాట్లాడుతున్న ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ సీఐ పద్మావతి

సీతానగరం: మాదక ద్రవ్యాల వాడకంతో భవి ష్యత్ నాశనం అవుతుందని దీన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ వీటికి దూరంగా ఉండాలని ప్రొహిబి షన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ డి.పద్మావతి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాల విని యోగం వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ షరీఫ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



గర్భిణులకు పాలు, పండ్లు అందజేస్తున్న జీసీసీ మేనేజర్ రాము

గుమ్మలక్ష్మీపురం: స్థానిక వైటీసీలోని గిరిశిఖర గ్రామాల గర్భిణుల వసతిగృహంలో వసతి పొందుతున్న గర్భిణులకు గుమ్మలక్ష్మీపురం జీసీసీ బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాము, సిబ్బందికి కలిసి పౌష్టికాహారం అందజేశారు. గర్భిణుల ఆరోగ్యమే ప్రధానంగా పాలు, పండ్లు, బూస్ట్ వంటివి అందజేసినట్లు వారు తెలిపారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



పుస్తకాలు, జామెట్రీ బాక్సులు అందుకున్న విద్యార్థులతో లుంబూరు యువత

పాలకొండ రూరల్: సొంత ప్రాంతాల అభివృ ద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని లుంబూరు యువత పిలుపునిచ్చారు. గ్రామం లోని పాఠశాల విద్యార్థులకు శ్రీ పట్టాభిరామ సేవా సంఘ సభ్యులు, పూర్వ విద్యార్థులు సమకూర్చిన నోట్ బుక్స్, జామెట్రీ బాక్సులు, పెన్నులు, పుస్తకాలు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

పశువుల వ్యాన్ పట్టివేత



పట్టుబడిన పశువుల వ్యాన్

సీతంపేట: ఒడిశా నుంచి రాజాం ప్రాంతానికి అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యాన్‌ను శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్సై వై. అమ్మన్నరా వు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. స్థానిక వారపు సంతవద్ద తనిఖీలు చేపడుతుండగా.. వ్యాన్ పట్టుబడిందన్నారు. కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

79వ స్వాతంత్ర్య దినోత్సవం వాడవా డలా ఘనంగా శుక్రవారం జరిగింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారుల సందడితో పాఠశాలలు కలకలలాడాయి. మిఠా యిలు పంచిపెట్టారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు అందుకుంటున్న మనమంతా దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు ప్రతిన బూనాలని పలువురు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సాలూరు: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ



సీతానగరం: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్



మక్కువ : జడ్పీహెచ్‌ఎస్‌లో జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు



బలిజిపేట: ఉన్నత పాఠశాల వద్ద జాతీయ పతాకావిష్కరణ



పార్వతీపురం రూరల్: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్టీ నాయకులు



సీతానగరం: ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బి రవణమ్మ



మక్కువ: కాశీపట్నం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిల విన్యాసాలు



పార్వతీపురం రూరల్: చినబొండపల్లిలో జెండాకు వందనం చేస్తున్న సర్పంచ్ గండి శంకరరావు, వైస్ ఎంపీపీ రవికుమార్



సాలూరు రూరల్: మామిడిపల్లి గ్రామ సచివాల యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ సువ్వాడ శశికళ తదితరులు

కృష్ణపల్లి సర్పంచ్‌గా శ్రీదేవి నియామకం



కృష్ణపల్లి సర్పంచ్‌గా నియామకమైన శ్రీదేవిని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం రూరల్: మండలంలోని కృష్ణపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బోను రామినాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఉప సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న లంక శ్రీదేవిని సర్పంచ్‌గా నియామకం చేస్తూ పంచాయతీ అధికా రులు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారా వును ఆమె వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలి యజేశారు. ఈ క్రమంలో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని జోగారావు ఆమెకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే...

మండలంలోని పలు ప్రధాన గ్రామాలకు ఉన్న రహదా రులు చినుకు పడితే చిత్తడిగా తయారవుతున్నాయి. దీంతో పాదచారులు సైతం నడవలేని పరిస్థితులు నెల కొంటున్నాయి. ఈ క్రమంలో అత్యవసర వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి తమ గ్రామాలకు రహదారులు వేయాలని కోరుతున్నారు.

– సాలూరు రూరల్





తోణాం గ్రామంలో గుంతలతో ప్రమాదకరంగా ఉన్న ప్రధాన రహదారి, (ఇన్‌సెట్లో) అధ్వానంగా ఉన్న మామిడిపల్లి ప్రధాన రహదారి



గోతులతో బూర్జివలస గ్రామ రహదారి

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

బలిజిపేట: వీఆర్‌ఏలకు సంబంధించిన వివిధ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్మధరావు డిమాండ్ చేశారు. బలిజిపేటలో శుక్రవారం నిర్వహించిన వీఆర్‌ఏల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పే స్కేలు, డీఏలతో కూడిన జీతం, నామినీలను వీఆర్‌ఏలుగా గుర్తించి ప్రమోషన్లు, ఇతర సమస్యలు పరిష్కరిం చాలన్నారు. రెవెన్యూ శాఖ పరిధిలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధి వంటి వారు వీఆర్‌ఏలని తెలి పారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా వీరి జీతాలు పెరగటం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్నా నేటికీ వారి సమస్యలు తీరడం లేదన్నారు. వీఆర్‌ఏల డిమాం డ్లు పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం మండల అధ్య క్షుడు టి.బాబూరావు, కార్యదర్శి సుదర్శన్, శ్రీను, నక్షత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



వీఆర్‌ఏల సమావేశంలో మాట్లాడుతున్న మన్మధరావు

శ్రావణ లక్ష్మికి విశేష పూజలు



సాలూరు : వెండి చీరతో భక్తులకు దర్శనమిచ్చిన కామాక్షమ్మ తల్లి



సాలూరు: బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు

సాలూరు: శ్రావణ మాసం నాల్గవ శుక్రవారం సంద ర్భంగా అమ్మవారికి భక్తులు విశేష పూజలు చేశారు. పట్టణంలోని కామాక్షమ్మ తల్లి, వాసవి కన్య కాపరమేశ్వరి, పంచముఖేశ్వరి స్వామి, సంతోషి మాత తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వెండిచీర అలంకరణతో కామాక్షమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. బంగారు చీరతో, విశేష అలంకరణలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమ పూజలు చేశారు.



సాలూరు: కామాక్షమ్మ ఆలయ ఆవరణలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు

హడ్డుబండి ఆశ్రమ పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు

సీతంపేట: మండలంలోని హడ్డుబంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. ఈ మేరకు విజ యవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతు లమీదుగా హెచ్‌ఎం బి. ఉమావాణి శుక్రవారం అవార్డు అందుకున్నారు. దీం తో హెచ్‌ఎంను పలువురు అభినందించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం రేపు

జియ్యమ్మవలస: మండలంలోని పెదమేరంగి కూడలిలో ఉన్న తిరుమలసాయి పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఆదివారం నిర్వహిసు న్నట్లు నిర్వా హకులు వెంకటరమణ ఓ ప్రకటన లో శుక్రవారం తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆపరేష న్‌కు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.

ఆర్‌ఎస్‌కేల్లో వివరాలు అందించండి

పాలకొండ రూరల్: పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధిం చి నగదు జమకాని రైతులు సమీప రైతుసేవా కేంద్రాల్లో వివరాలు అందిం చాలని వ్యవసాయశాఖ ఎ.డి కె.రత్నకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో గల సేవా కేం ద్రాల వద్ద ఈకేవైసీ పెండింగ్, ఎన్‌పీసీ లింక్ చేయని రైతుల జాబితాలను ప్రద ర్శించినట్లు పేర్కొన్నారు. అర్హత ఉన్న వారికి పథకం వర్తించేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు.

విశ్రాంతి భవనం ప్రారంభం

భామిని: మండలంలోని బత్తిలి కాలనీ కూడలిలో నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని సర్పంచ్ టింగ శాంతికుమారి, ఎంపీటీసీ సభ్యుడు టింగ అన్నాజీరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ప్రయాణికుల కష్టాలను గుర్తించి విశ్రాంతి భవనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బొమ్మాలి జగన్నాథం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

రాజాం సిటీ: స్థానిక పట్టణ పరిధిలోని డోలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల పదో తరగతి విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు సామవేదుల ప్రసాద్ శుక్రవారం నగదు బహుమతి అందజేశారు. ఏటా పదో తరగతి ఫలి తాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున అం దజేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జోరుగా వరినాట్లు

పాలకొండ రూరల్: మండలంలో వరినాట్లు జోరుగా సాగుతుండడంతో దాదాపు చివరి దశకు చేరుకున్నాయి. కొద్ది రోజులుగా వాతావరణం అను కూలించడంతో మండల పరిధిలోని లుంబూరు, ఓని, గుడివాడ, రుద్రిపేటతో పాటు మరికొన్ని గ్రామాల్లో ఉడుపులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే ఇటీ వల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పం పేందుకు మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయశాఖ ఎ.డి కె. రత్న కుమారి సూచించారు.



ఓని గ్రామ సమీపంలో ఉడుపులో నిమగ్నమైన వ్యవసాయ కూలీలు

స్త్రీ శక్తి పథకం ప్రారంభం

గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాం మండ ల కేంద్రంలోని రావాడ జం క్షన్ వద్ద స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ప్రారంభిం చి, జెండా ఊపి ఆర్టీసీ బస్సును ఆరంభించారు. మహిళలంతా ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు చూపించి, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయ వచ్చని ఎమ్మెల్యే తెలిపారు.